# కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



తిప్పాపూర్‌లో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్



ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు మోటాట్‌పల్లిలో బోనాలతో స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

- మూడు గంటల కాంగ్రెస్ కావాలా.. మూడు పంటల కేసీఆర్ కావాలో ప్రజలు ఆలోచన చేయాలి
- ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్
- భిక్కనూరు మండలంలో ఎన్నికల ప్రచారం

భిక్కనూరు, నవంబర్ 16: కామారెడ్డి అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రభు త్వ విప్ గంప గోవర్ధన్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన భిక్కనూరు మండలంలోని తిప్పాపూర్, మోటాట్‌పల్లి, రామేశ్వర్‌పల్లి, సిద్ధరామేశ్వర నగర్, గుర్జకుంట, ర్యాగట్లపల్లి, అంతంపల్లి గ్రామాల్లో పర్యటించారు. కామారెడ్డి నుంచి పోటీ చేసున్న బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి రాగానే అసైన్డ్ భూములకు పట్టాదారులకు హక్కులు కల్పి స్తూ అవసరం ఉన్నవారు విక్రయించుకునే అవకాశం కల్పిస్తామన్నారు. 2014 కన్నా ముందు రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, అప్పు డు కేవలం రూ. 200 మాత్రమే పింఛన్ ఇచ్చేవారని తెలిపారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పింఛన్‌ను రెండు వేల రూపాయలకు పెంచారని గుర్తుచేశారు. ప్రజల ఆశీర్వాదంతో కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని స్పష్టం చేశారు. వచ్చే ఐదేండ్లలో పింఛన్ ఐదు వేల రూపాయలకు పెంచుతామన్నారు. ఈ ఆలోచన ఇతర రాష్ట్ర ముఖ్యమంత్రులకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. రైతన్నలకు రైతుబంధు ద్వారా అండగా ఉంటున్న మహానుభావుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. ఎన్నో సంక్షేమ పథకలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. అభివృద్ధి మన కళ్ల ముందు కనిపిస్తోందని, ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కోసం ఎంత గోస పడ్డామో అందరికీ తెలుసన్నారు. స్వరాష్ట్రంలో వ్యవసాయానికి 24 గంటలు ఉచితంగా కరెంట్ ఇచ్చి రైతన్నల కష్టాలను దూరం చేసిన ఏకైన ముఖ్యమంత్రి కేసీఆర్ అని పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో తెలంగాణ కోసం రాజీనామా చేయుండా పారిపోయిన ద్రోహి ఇప్పుడు సీఎం కేసీఆర్ ను ఓడిస్తాని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎద్దు, ఎవుసం తెలియని వ్యక్తి మాటలు నమ్మవద్దని సూచించారు. మూడు గంటల కాంగ్రెస్ కావాలా.. మూడు పంటల కేసీఆర్ కావాలో ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. కామారెడ్డి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలనే ఆకాంక్ష మేరకే కేసీఆర్‌ను ఇక్కడికి ఆహ్వానించినట్లు తెలిపారు.కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఫుడ్ కమిటీ మాజీ చైర్మన్ తిర్మల్‌రెడ్డి, ఎంపీపీ గాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహరెడ్డి, భిక్కనూరు మాజీ సర్పంచ్ నాగభూషణం గౌడ్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ రాంచంద్రం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అమృత రెడ్డి, సర్పంచులు స్వామి, పోతారెడ్డి, రాజేశ్వరి, రాజిరెడ్డి, మనోహర, రమేశ్‌రెడ్డి, మధుమోహన్ రెడ్డి, ఎంపీటీసీలు సాయిరెడ్డి, మీనా, విండో చైర్మన్లు వెంకట్ రెడ్డి, భూంరెడ్డి, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు మద్దతు తెలిపిన ముదిరాజ్ సంఘం సభ్యులు



జనగామలో కేసీఆర్‌కు మద్దతు తెలుపుతున్న ముదిరాజ్ సంఘం సభ్యులతో తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి

బీబీపేట్, నవంబర్ 16 : సీఎం కేసీఆర్‌కు ముదిరాజ్ సంఘం సభ్యులు మద్దతు తెలిపారు. బీబీపేట్ మండలంలోని జనగామలో కామారెడ్డి నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో దోమకొండ మండలంలోని గొట్టిముక్కల గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు బీఆర్‌ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై కేసీఆర్‌కే తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, దోమకొండ సొసైటీ చైర్మన్ పన్యాల నాగరాజ్‌రెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు మట్ట శ్రీనివాస్, సైదుగారి అశోక్‌గౌడ్, నారాయణ, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 'కేసీఆర్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం'

బీబీపేట్, నవంబర్ 16: కామారెడ్డి నియోజకవర్గ బీబీపేట్ ఉమ్మడి మండలాల ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డిని జనగామ గ్రామంలో గురువారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పొట్టిగిని శంకర్ కలిశారు. బీజేపీ మరోసారి మాదిగలను మోసం చేస్తోందని అన్నారు. సీఎం కేసీఆర్ గెలుపుకోసం కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సుభాష్‌రెడ్డితో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పొట్టిగిని శంకర్

## నేడు చందూర్ మండలంలో పోచారం ప్రచారం

చందూర్, నవంబర్ 16 : చందూర్ మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం బీఆర్‌ఎస్ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ప్రచారం చేయనున్నారని చందూర్ మండల నాయకులు తెలిపారు. ఉదయం 8 గంటలకు ఘన్‌పూర్ నుంచి ప్రారంభమై సాయంత్రం 4 గంటల వరకు ఘన్‌పూర్, చందూర్, కారేగాం, లక్మాపూర్, మేడ్‌పల్లి, లక్ష్మీసాగర్ తండాలో ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రచారాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఆజ్ కీ తస్వీర్



## ప్రచారానికి పిలిచి పైసలు ఎగ్గొట్టిన కాంగ్రెస్ నాయకుడు

మోస్రా మండలం గోవూర్ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త ఇంటి ఎదుట గ్రామస్తులు ఆందోళన చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. గోవూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ నాయకుడు ప్రచారానికి వస్తే డబ్బులు ఇప్పిస్తానని చెప్పడంతో పలువురు గ్రామస్తులు ప్రచారానికి వెళ్లారు. ప్రచారం పూర్తి కాగానే డబ్బులు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తన ఇంటికి వెళ్లిపోయాడు. దీంతో ఆగ్రహించిన మహిళలు, ప్రజలు ఆ పార్టీ నాయకుడి ఇంటి ఎదుట గురువారం ఆందోళన చేపట్టారు.

– మోస్రా(చందూర్), నవంబర్ 16

# జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం

కామారెడ్డి/బీబీపేట్/దోమకొండ/మాచారెడ్డి/భిక్కనూరు/కామారెడ్డి రూరల్, నవంబర్ 16 : కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కామారెడ్డిలోని 44, 46, 47వ వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి జోరుగా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్ పర్సన్ టీ చేస్తూ, బీఆర్‌ఎస్ నాయకులు షూ పాలిష్ చేస్తూ ప్రచారం నిర్వహించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుంబాల రవి యాదవ్, వార్డు కౌన్సిలర్లు స్వప్న, కన్న య్య, బీఆర్‌ఎస్ నాయకులు లక్ష్మీనారాయణ, ఆనంద్, భూమేశ్ యాదవ్, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. కామారెడ్డి మండలం లింగాయిపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ తనయుడు గంప శశాంక్ ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. కార్యక్రమంలో లింగాయిపల్లి సర్పం చ్ దేమె అపర్ణ రవి, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. బీబీపేట్, దోమకొండ, మాచారెడ్డి, భిక్కనూరులో బీఆర్‌ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు.



ప్రచారంలో భాగంగా టీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి



లింగాయిపల్లిలో ప్రచారం చేస్తున్న ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ తనయుడు గంప శశాంక్



కామారెడ్డి కొత్తబస్టాండ్‌లో షూ పాలిష్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు